విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 12, ఏప్రిల్ 2024

ప్రాజెక్ట్ నిర్మాణానికి అహర్నిశలు పోరాడిన వ్యక్తి శివ భాష్యం గౌడ్

ఘనంగా శివ భాష్యం గౌడ్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర–ఆత్మకూరు టౌన్: మండల పరిధిలోని కొట్టల చెర్వు సమీపంలోని నల్లమలలో శివభాష్యంగౌడ్ ప్రాజెక్ట్ వ్యవస్థాపకుడు వర్ధంతి వేడుకల్లో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఆయన సమాధిని పూల మాలలతో అలంకరించి నివాళులు అర్పించి ఆయనను జ్ఞాపకం చేసుకొని వర్ధంతివేడుకలు చేశారు. అనంతరం ఆయన కుమారులు మాట్లాడుతూ భాష్యంగౌడ్ ఈప్రాజెక్టు కోసం నాయలతో పోరాటాలు చేసి అలుపులేని శ్రామికునిగా అహర్నిశలు రాత్రు ళ్ళుపగలు పనిచేసి ప్రాజెక్టు నిర్మాణానికి నాంది పలికారన్నారు. అం దుకు కొడుకులుగా రక్త సంభందికులుగా గర్వపడుతున్నామని ఆయనను కొనియాడారు. ఎక్కడో మారుమూల గ్రామంలో పుట్టి ఈనాడు ప్రాజెక్టు దాతగా నిలిచి చుట్టు ప్రక్కల కొన్నివేల ఎకరాల పంటలకు నీటిదాత అయ్యారని తెలిపారు. ప్రతిసంవత్సరం ఆయన వర్ధంతిని ఘనంగా నిర్వహిస్తారు. వచ్చిన ప్రతిఒక్కరికీ అన్నదానం నిర్వహించారు.
కార్యక్రమంలో కుమారులు కర్ణగౌడ్, మల్లికార్జునగౌడ్, భాస్కర్‌గౌడ్, బిసగౌడ్, తమ్ముళ్ళ కుమారులు తిరుమలేష్‌గౌడ్, హరినాథ్ గౌడ్, వఢ్లరామాపురం గ్రామస్తులు, బంధువులు పాల్గొన్నారు.

నట్టేట ముంచిన బుద్ధ హెల్త్ ఫౌండేషన్ ఛైర్మన్‌ను తక్షణమే అరెస్టు చేయాలి

ఎఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు

విశాలాంధ్ర –నంద్యాల :యోగా టీచర్ల జీవితాలను నట్టేట ముంచిన బుద్ధ హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ ను తక్షణమే అరెస్టు చేయాలని, ఫౌండేషన్ కూడా రద్దు చేయాలని ఎఐవైఎఫ్‌జిల్లా కార్యదర్శి నాగరాముడు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు జిల్లా ఎస్పీ రఘురామిరెడ్డికి విజ్ఞప్తి చేస్తూ ఉద్యోగమే భవిష్యత్, తమ భవిష్యత్తు జీవితంగా నమ్మి బుద్ధ హెల్త్ ఫౌండేషన్ లో తమ జీవితాలకు వెలుగు వస్తాదనే ఆశతో నిరుద్యోగులుగా ఉన్నటువంటి వాళ్ల మనసులను డబ్బుగా అమర్చు కోవడానికి ఇది అదునుగా భావించిన యోగా టీచర్లకు మీ జీవితాలు మారుతాయనే ఆశ చూపించి దాదాపుగా 15 నెలలు పని చేపించుకొని జీతాలు ఇవ్వకుండా మోసం చేసి ఒక వ్యక్తి దగ్గర నుండి దాదా పుగా 3 నుంచి 5 లక్షల రూపా యలు వారికి ఉద్యోగం ఇప్పిస్తా మని చెప్పి డబ్బులు కట్టించుకొ న్నట్లు ఆయన పేర్కొన్నారు. మీకు ఉద్యోగం చూపిస్తున్నా మంటూ 15 నెలలు ఉద్యోగం చేపించుకొని వారికి జీతాలు ఇవ్వకుండా వారితో కట్టించుకున్న డబ్బులు వాపస్ ఇవ్వకుండా వారిని మోసం చేస్తూ వాళ్ల బ్రతుకులతో చెలగాటం ఆడుతున్న బుద్ధ హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ సయ్యద్ వలిపై కఠిన చర్యలు తీసుకుని మోసపోయిన యోగ ఉద్యోగస్తులకు అండగా నిలబడా లని, వాళ్ళ భవిష్యత్తును కాపాడాలని నంద్యాల జిల్లా ఎస్పీకి ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేశామన్నారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపుగా 1400 మంది యోగా టీచర్లకు ఉద్యోగం ఇస్తామని మోసం చేయడమే కాకుండా అడిగిన వారిని బ్లాక్ మెయిల్ చేస్తూ భయ బ్రాంతులకు గురి చేస్తున్న సయ్యద్ వలిని, ఆ ఫౌండేషన్ రద్దు చేసే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశామన్నారు.

బడుగుల ఆశాజ్యోతి జ్యోతిబాపూలే-సీపీఐ

విశాలాంధ్ర– నందికొట్కూరు : భారతీయులు గౌరవించడానికి వందేళ్ళ ముందే బడుగు బలహీన వర్గాలచే మహాత్ముడి గా జననీరాజనాలు అందుకున్న సామాజిక కార్యకర్త మేధావి కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త ,జ్యోతిబాపూలే అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురాం మూర్తి అన్నారు. గురువారం జ్యోతిభాపులే జయంతినీ పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సమాజంలో సగభాగమైన స్త్రీలు నిరక్షరాస్యులు అయితే ఈ సమాజం ఏలా అభివృద్ధి చెందుతుందని ప్రశ్నించి ముందు తన భార్య సావిత్రిబాయిని పాఠశాలకు పంపి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. అంతేగాక అన్ని కులాల వారు చదువుకునేలా పాఠశాలను స్థాపించి విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు .దేశంలోనే మొదటిసారిగా బాలహత్య ప్రతిబంధక్ గృహ కేంద్రాన్ని స్థాపించి వితంతు గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచారన్నారు. స్త్రీ -పురుష లింగ వివక్షత ,కుల బానిసత్వాలపై అలుపెరుగని పోరాటం చేశారని బహుజన స్వతంత్రానికి సమరం సలిపిన ఆ మహనీయుడి స్మరించుకుని వారి ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రాముడు, కురువ రమేష్ ,ఇరుసుమాబు ఆటో సుందరాజు ,పెయింట్ రవి, ప్రముఖ న్యాయవాది మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

పిచ్చికుక్కల సైర విహారం.. ఐదుగురు చిన్నారులకు గాయాలు

విశాలాంధ్ర–కోవెలకుంట్ల :మండల కేంద్రమైన కోవెలకుంట్లలో గురువారం పిచ్చి కుక్కలు సైరవిహారం చేశాయి.గాంధీ నగర్ లో ఐదుగురు చిన్నారులపై కుక్కలు దాడి చేశాయని వారి తల్లిదండ్రులు తెలిపారు. తల్లిదండ్రుల వివరాలు మేరకు పిల్లలు ఇంటి వద్ద ఆడుకుంటా ఉండగా దివ్య భారతి, శ్రీవల్లి,ఉస్మాన్ మరోఇద్దరు పిల్లలపై కుక్కలు దాడి చేశాయని తెలిపారు. గాయాలైన పిల్లలను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా చిన్నపిల్లల డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి పిల్లలకి టిటి.ఇంజక్షన్ వ్యాక్సిన్ రెండు ఇంజక్షన్లు వేశారని తల్లిదండ్రులు తెలిపారు. రాత్రి వేళలో బైక్ పై వెళుతున్న వెళ్తున్న వారిని కుక్కలు వెంబడించడంతో కొందరికి కాళ్లు చేతులు విరిగాయని తెలిపారు. ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని దీనిపైన వెంటనే అధికారులు చర్య తీసుకోవాలని పిల్లలను తల్లిదండ్రులు కోరుచున్నారు.

వేసవిలో సంక్రమించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర–కొలిమిగుండ్ల: వేసవిలో సంక్రమించే వ్యాధుల పట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాంకో వైద్యులు రాజశేఖర్ నాయుడు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీలలిత సుందరేశ్వరి దేవాలయం ప్రాంగణంలో రాంకో సిమెంట్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. వైద్య శిబిరానికి విచ్చేసిన 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించిఉచితంగా మందులను అందించారు. వేసవిలో సంక్రమించే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగాఉండాలని తెలిపారు. అధిక ఉష్ణోగ్రతతో వడదెబ్బకు గురికాకుండా చిన్నారులు వృద్ధులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎలాంటి ఆరోగ్య సమస్య తలెత్తిన వైద్యులవద్దకు వెళ్లి చికిత్స పొందాలన్నారు. కార్యక్రమంలో రాంకో సిబ్బంది పాల్గొన్నారు.

వడ్డేమానులో టీడీపీ శంఖారావం- మాండ్ర

విశాలాంధ్ర–నందికొట్కూరు:తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఆపార్టీ సీనియర్ నాయకులు మాండ్ర లింగారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని వడ్డేమానులో పార్టీ నాయకులు సత్యంరెడ్డి, సర్పంచు రామచంద్రుడుల ఆధ్వర్యంలో శంఖారావం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాండ్ర లింగారెడ్డి టీడీపీ నాయకులతో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించి తెలియజేశారు. 2019 ఎన్నికలలో ఒక్క అవకాశం అని జగన్ కు ఓటు వేయడం జరిగిందని అధికారం వచ్చిన తర్వాత ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా రాష్ట్ర అభివృద్ధిని ఆమడ దూరంలో పెట్టి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారన్నారు. విద్యుత్తు, ఆర్టీసీ చార్జీలను విపరీతంగా పెంచి ప్రజలను తీవ్ర ఇబ్బందులు పెట్టడం జరుగుతుందన్నారు.మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో నందికొట్కూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, తలారి వెంకట్రాముడు, గిరీష్‌రెడ్డి, రాఘవరెడ్డి, గజేంద్ర నాయుడు, తెలుగు నరసింహ, ఇబ్రహీం, విజయ్ నాయుడు, చక్రపాణి, శాలి భాష, గొల్ల వెంకటేశ్వర్లు, మాండ్ర పురుషోత్తం రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మండల దీక్ష పూజలు

విశాలాంధ్ర – కొలిమిగుండ్ల : మండలంలోని కనకాద్రివల్లి గ్రామ సమీపంలో వెలిసిన శ్రీ చౌడమ్మ దేవి మాత మండల దీక్ష పూజలు గురువారం ఘనంగా నిర్వహించారు. రామయ్య స్వామి ఆధ్వర్యంలో దాతల సహకారంతో నూతన శ్రీ శక్తిపురం చౌడమ్మ మాత ఆలయ విగ్రహ ప్రతిష్ట గావించి 41 రోజుల అయినా సందర్భంగా మండల దీక్ష పూజలను చేశారు. ఆయా గ్రామాలకు చెందిన భక్తులు తరలివచ్చి పూజలో పాల్గొన్నారు. బనగానపల్లి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ, నియోజవర్గ కో–ఆర్డినేటర్ విఆర్ లక్ష్మీరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డి, వివేక్ తదితర నాయకులు తరలివచ్చి వేరువేరుగా పూజల్లో పాల్గొన్నారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండేలా చూడాలని చౌడమ్మ మాతను కోరుకున్నారని వారు తెలిపారు.

టీడీపీలోకి మైనార్టీ నాయకులు

విశాలాంధ్ర– బనగానపల్లె: తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన వివిధ చేరికల కార్యక్రమంలో భాగంగా కొలిమిగుండ్ల మండలం తిమ్మానాయని పేటకు చెందిన బొడ్డెమ్మ, హాజీభాష వారి ఆధ్వర్యంలో దూదేకుల ఆటో దస్తగిరి, గడేకారి మాబుబు, దోడియం దస్తగిరి, దొడియం మాబు, సిలుం బాషా,ఎర్రగుడి హుస్సేన్‌వలి, నందిపాడు మహబూబ్‌వలి, అంకిరెడ్డిపల్లి పెద్ద కుల్లాయి, అంకిరెడ్డిపల్లి చిన్న కులాయి, అబ్దుల్, అచ్చు కట్ల మహమ్మద్, దోడియం నబి రసూల్, గౌస్, శాలన్‌భాష, కాలయ్య గారి కిషోర్, సుల్తాన్ బాయి గారి హుస్సేన్ వలి, దూదేకుల బాల హుసేని, ఆకుల హాజీ భాష, దూదేకుల హాజీవలి, షాజహాన్, గాజుల అమీర్ హుస్సేన్ తదితర 30 కుటుంబాలు, గుల్లదుర్తి గ్రామానికి చెందిన 80 కుటుంబాలు బీసీ జనార్దన్‌రెడ్డి సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారు. బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. అందరం 40 రోజులు కష్టపడి తెలుగుదేశం పార్టీని గెలిపించుకుం దామని పిలుపునిచ్చారు.

శిల్పా కార్తీక్‌రెడ్డిని కలిసిన మహబూబ్‌బాషా

విశాలాంధ్ర– ఆత్మకూరు టౌన్: పట్టణంలో వైసీపీ కార్యాలయంలో నియోజకవర్గం నాయకులు శిల్పా కార్తీక్‌రెడ్డిని రంజాన్ పండుగ సందర్భంగా మర్యాద పూర్వక వైసీపీ సీనియర్ నాయకులు మోమిన్ మునీర్ భాష, రైతు పండ్ల తోటల సంఘం అధ్యక్షులు బైరాపురం మహబూబ్ బాషా, పూల మన్సూర్, టైగర్ బాబు, ముసలమడుగు మాబు కలిశారు. శ్రీశైలం నియోజకవర్గ నాయకులు కార్తీక్ రెడ్డి ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

లెక్కింపు కేంద్రాలు.. స్ట్రాంగ్ రూమ్‌లలో పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కె.శ్రీనివాసులు

విశాలాంధ్ర – నంద్యాల:పోలింగ్ అనంతరం ఈవీఎంలను స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కె.శ్రీనివాసులు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం నంద్యాల శివారు ప్రాంతంలోని ఆర్జిఎం ఇంజనీరింగ్ కాలేజీ, శాంతిరాం మెడికల్ కళాశాల, శాంతిరాం ఫార్మసీ కాలేజీలలో సాధారణ ఎన్నికల కోసం ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ లను జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డితో కలిసి పరిశీలించి కట్టుదిట్టమైన ఏర్పాట్లపై అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ లలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ మల్లికార్జునరెడ్డి, తాసిల్దార్ చంద్రశేఖర్ లను ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ లలో విద్యుత్ సౌకర్యం, సీసీటీవీ కెమెరాలను అమర్చడంతో పాటు బ్యారికేడింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో టేబుళ్ల ఏర్పాటు, రాజకీయ పార్టీల ఏజెంట్లు కూర్చునేందుకు చుట్టూరా బారికేడింగ్, అభ్యర్థులు, ఏజెంట్లు వచ్చివెళ్లేందుకు ప్రత్యేక దారి తదితరఏర్పాట్లను ఎన్నికల కమిషన్ సూచించిన నిబంధనల మేరకు ప్రణాళికసిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. చేపట్టిన ఏర్పాటలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అలాగే కౌంటింగ్ కేంద్రాల వద్ద రిసెప్షన్ సెంటర్, మీడియా సెంటర్ ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ లకు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ స్ట్రాంగ్ రూముల దగ్గర కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తుతో నిరంతర నిఘా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

జనసేన పార్టీని బలపరుద్దాం-కూటమి అభ్యర్థులను గెలిపిద్దాం..!

విశాలాంధ్ర–పాములపాడు : టీడీపీ కూటమి అభ్యర్థులైన నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి, నందికొట్కూరుఅసెంబ్లీ గిత్తా జయ సూర్యలను గెలిపించాలని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు రాము ఆధ్వర్యంలో లింగాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా జనసేన రాము మాట్లాడుతూ వైసీపీ పాలనలో నిరుద్యోగులకు ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అన్నాడు అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ అన్న నిరుద్యోగులను నిర్లక్ష్యం చేశాడు యువతకు ఉపాధి లేదు పరిశ్రమలు లేవు సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారు, లిఫ్ట్ ఇరి గేషన్లు మూతపడ్డాయి రైతులకు గిట్టుబాటు ధరలేదు కౌలు రైతులు తీవ్రంగా ఆర్థికంగా నష్టపోయారు రైతుల పట్ల వైసిపి జగనన్న ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తీసుకున్న రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలు ఇచ్చి ఎలక్షన్లకు రావాలని సవాలు విసిరారు ,సంక్షేమము అభివృద్ధి పేరిట జగనన్న పది రూపాయలు జనానికి ఇచ్చి పన్నుల రూపంలో వెయ్యి రూపాయలు లాగుతున్నాడని చెత్త మీద పన్ను వేసే చెత్త ప్రభుత్వమని అన్నారు, జగనన్న మద్యపానం నిషేధమని చెప్పి కల్తీ మద్యమం అమ్ముతూ ప్రజల ఆరోగ్యాలతో జీవితాలతో చెలగాటమాడుతూ మహిళల పుస్తెలు తెంపుతున్నాడు అన్నారు. రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమం జరగాలంటే కూటమి అభ్యర్థులైనటువంటి నంద్యాల పార్లమెంట్ టీడీపీ అభ్యర్థిగా బైరెడ్డి శబరి మరియు నందికొట్కూరు నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి గిత్తా జయసూర్యల సైకిల్‌గుర్తు పైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పవన్ కళ్యాణ్ గారి ఆశయాలతో గెలుపే ధ్యేయంగా పని చేయాలని జనసేన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శివభాస్కర్, ప్రవీణ్ కుమార్, శ్రీను, సోమేశ్వర్ రెడ్డి, బాలకృష్ణ, భరత్, ప్రకాష్, శరత్, కిషోర్, అరుణ్, చరణ్, వెంకటేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డలో ఘనంగా రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర–ఆళ్లగడ్డ : పవిత్ర రంజాన్ పర్వదినాన్ని నియోజకవర్గంలోని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. అందులో భాగంగా గురువారం స్థానిక పాత మసీదు, దివజ్ఞాన మందిరం నుంచి ముస్లిం సోదరులందరూ తక్బీర్ చదువుతూ లింగం దిన్నె రోడ్డులో ఉన్న ఈద్గా వద్దకు చేరుకున్నారు. అక్కడ వేలాదిమంది ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ ప్రార్థన అనంతరం మత పెద్ద, ప్రభుత్వ ఖాజీ మహమ్మద్ సాదిక్ రంజాన్ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. ముస్లిం సోదరులు ఎల్లప్పుడూ ఐకమత్యంగా ఉండాలన్నారు.. ఈ సందర్భంగా పాలస్తీనా ముస్లింల కోసం దువా చేశారు. ప్రార్థనల అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. ఈద్గా వద్ద పట్టణ సిఐ రమేష్ బాబు, పట్టణ ఎస్ఐ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా మండలంలోని కోట కందుకూరు, బాచేపల్లి, లింగం దిన్నె, చింతకొమ్మదిన్నె, పేరాయి పల్లె, చిన్న కందుకూరు గ్రామాలలో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

నంద్యాలలో ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు

విశాలాంధ్ర – నంద్యాల :నంద్యాల పట్టణంలోని పలు ఈద్గాలలో ఈదుల్-ఫితర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు పట్టణంలోని ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో ఈద్గాలలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నంద్యాలలోని మస్జీద్ ఏ ఆల్‌ఫుర్‌ఖాన్ ఈద్గాలో జరిగిన రంజాన్ పండుగ ప్రార్థనల్లో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇస్సాక్‌బాష, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, మాజీ ఏపీపీఎస్సీ మెంబర్ డాక్టర్ నౌమన్ తదితరులు పాల్గొన్నారు. నంద్యాలలో మత సామరస్యానికి ప్రతికగా ప్రజలు కలిసి మెలిసి జీవించాలని కోరుతూ ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల్లో భారీగా పాల్గొన్న ముస్లిం. సోదరులకు ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇస్సాక్‌బాష, ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి, మాజీ ఏపీపీఎస్సీ మెంబర్ డా. నౌమాన్‌లు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, టిడిపి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోకుల్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొని ముస్లిం సోదరులకు ఈదుల్ ఫితర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, వైసీపీ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

మానవత్వానికి త్యాగానికి ప్రతికగా నిలిచే పండుగ రంజాన్

విశాలాంధ్ర–నందికొట్కూరు: బుధవారం రాత్రి నెలవంక దర్శనమివ్వడంతో దేశవ్యాప్తంగా గురువారం రంజాన్ వేడుకలు నందికొట్కూరు లోని పలు ఈద్గాల లో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ముస్లింలు ఈద్గాలకు ఉదయాన్నే వెళ్లి నమాజ్‌లు చేశారు. ప్రేమ,మానవత్వం, త్యాగానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేళ ముస్లింలు తోటి సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోనీ స్థానిక కర్నూలు రోడ్డు మార్గంలోని ఈద్గాల్లో ముస్లింల ప్రార్థనలో ప్రముఖ వ్యాపారవేత్త రబ్బాని గ్రూప్ అధినేత అల్-హాజ్-హాజీ మాబు సాహెబ్ తన కుటుంబ సభ్యులు మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బాని కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్ లు పాల్గొన్నారు. ముస్లింల పరమ పవిత్రమైన రంజాన్ పర్వదినం ప్రేమ, మానవత్వం త్యాగానికి ప్రత్యేకంగా నిలుస్తుందని ముస్లిం మైనార్టీ సీనియర్ నేత రబ్బానీ గ్రూప్ అధినేత అల్-హాజ్-హాజీ మహబూబ్ సాహెబ్ అన్నారు. నేడు ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలని, పాడిపంటలతో సంతోషంగా రైతన్నలు ప్రజల జీవించాలని ప్రార్థనలు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. రంజాన్ వేడుక ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పట్టణ ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో అరటిచెట్ల దగ్ధం



విశాలాంధ్ర– కొలిమిగుండ్ల : విద్యుదాఘాతంతో కాపుతో గల 600 అరటి చెట్లు కాలిపోయిన ఘటన మండలంలోని మదనంతపురం గ్రామసమీపంలో గురువారంచోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నంద్యాల గంగ రాజు కౌలుకు తీసుకుని రెండెకరాల్లో అరటిని సాగుచేశాడు. మధ్యాహ్నం సమయంలో అరటితోట కంచెలో ఇతర రైతుకు చెందిన వ్యవసాయ విద్యుత్ లైన్‌లో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. దీంతో కాపుతో గల అరటిచెట్లకు కింది భాగంలో ఎండుటకులకూ మంటలు వ్యాపించాయి. మంటలకు 600 అరటి చెట్లు, డ్రిప్ పైపులు, ఇతర సామాగ్రి కాలిపోయాయి.చుట్టుపక్కల రైతులు విద్యుత్ సరఫరా నిలిపివేసి మంటలను అదుపు చేసిన ఫలితం దక్కలేదు. దాదాపు రూ.2 లక్షలకు పైగా మేర నష్టం వాటిల్లినట్టు బాధిత రైతు తెలిపారు.

ఇదొస్తే గ్రామస్తుల ముక్కులు అదరాల్సిందే..!

విశాలాంధ్ర– రుద్రవరం : మండల కేంద్రంలోని వలుచికెన్ సెంటర్లలో ప్రజలకు చికెన్ ను విక్రయించి మిగిలిన వ్యర్థ పదార్థాలను వారానికి రెండుసార్లు చికెన్ దుకాణదారులు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. చికెన్ వ్యర్థ పదార్థాలను కొనుగోలుచేసేందుకు కొందరు మినీ లారీ తెచ్చుకొని కొనుగోలు చేసేందుకు ఊరిలోకి అడుగుపెడితే ఊరంతా దుర్వాసన వెదజల్లుతోందని గ్రామస్తులు అంటున్నారు. ఆలారీ చికెన్‌వ్యర్థ పదార్థాల కోసం అడుగుపెట్టినదే తడువు ఊరంతా గబ్బేనని గ్రామస్తులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

వైసీపీ సీనియర్ నాయకులు టీడీపీలోకి

విశాలాంధ్ర–ఆళ్లగడ్డ:పట్టణానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు బండి లక్ష్మీనరసయ్య తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆళ్లగడ్డ టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ , భార్గవ్ రామ్‌ల సమక్షంలో లక్ష్మీనరసయ్య కుటుంబం పార్టీలోకి చేరింది. ఈ సందర్భంగా అఖిలప్రియ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విధివిధానాలు మా నాయకత్వం నచ్చి బండి లక్ష్మీ నరసయ్య కుటుంబం వైసీపీని వీడి పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు బాలీశ్వర్ రెడ్డి, పడకండ్ల మాజీ కౌన్సిలర్ శూలం నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైసీపీలోకి

విశాలాంధ్ర–రుద్రవరం :మండలంలోని పెద్దకంబలూరు, గోనంపల్లె, పందిర్లపల్లె గ్రామాలకు చెందిన 200 కుటుంబాలు బిజెపి, టీడీపీ పార్టీలను వీడి వైసీపీలోకి చేరినట్లు మంగలి మోహన్‌తెలిపారు. గురువారం వైసీపీ నాయకుడు భూమా కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో 200 మంది పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీ కండువా కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం భూమా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ అటు కేంద్రంలోని బిజెపి పార్టీ ఇటు రాష్ట్రంలో ప్రతిపక్ష హోదాలో ఉన్న టీడీపీల మాయమాటలు నమ్మి మోసపోయిన కుటుంబాలు ఇవాళ వైసీపీ రాష్ట్రంలో ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు.కార్యక్రమంలో గంధం భాస్కర్‌రెడ్డి, మంగలి మోహన్, ప్రభాకర్ పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు-బీసీ బ్రదర్స్

విశాలాంధ్ర –బనగానపల్లె : రంజాన్ పండుగ సందర్భంగా బనగానపల్లె నియోజకవర్గం ముస్లిం సోదరీ, సోదరులందరికీ ఆ అల్లాహ్ సకల శుభాలు కలిగించాలని టీడీపీ అభ్యర్థి బీసీ జనార్థన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి ఆకాక్షించారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని గురువారం బనగానపల్లెలోని తెలుగుదేశం కార్యాలయానికి నియోజకవర్గ వ్యాప్తంగా ముస్లిం మతపెద్దలు, నాయకులు, ముస్లింసోదరులు భారీగా తరలివచ్చారు.ఈ సందర్భంగా పేరు పేరునా ముస్లిం సోదరులకు బీసీజనార్థన్ రెడ్డి, బీసీ రాజారెడ్డిలు రంజాన్ శుభా కాంక్షలు తెలిపారు.మనిషిలో క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతన కలిగించి, సమాజంలో మత సామరస్యాన్ని, సర్వమానవ సౌభ్రాతృత్వాన్నిపెంపొందించే ఈ రంజాన్ పర్వదినం సందర్భంగా ఆ అల్లాహ్ దీవెనలతో రాష్ట్రం సుభిక్షంగా విలసిల్లాలని, ప్రతిఒక్కరూ సుఖసంతోషాలతో విలసిల్లాలని బీసీ బ్రదర్స్ ఆకాంక్షించారు. ముస్లిం సోదరులు నా కుటుంబంతో సమానమని, ఇన్నాళ్లుగా తనను ఆదరిస్తున్న ముస్లింలకు జీవితాంతం రుణపడి ఉంటానని, వారితో ఉన్న బంధాన్ని ఎవరూ చెరపలేరని, బీసీ భావోద్వేగం చెందారు. ఈ సందర్భంగా ముస్లింల సంక్షేమానికి పార్టీ చిత్తశుద్ధితో కట్టుబడి ఉందని బీసీ జనార్థన్ రెడ్డి పునరుద్ఘాటించారు.

పాములపాడు: రంజాన్ పండుగకు ముందు 40 రోజులు ముస్లింలు ఉపవాసం చేసి గురువారం రంజాన్ పండుగ సందర్భంగా కొత్త బట్టలు ధరించి భక్తి శ్రద్ధలతో మసీదులలో ప్రార్థన నిర్వహించారు. ముస్లిం గురువులు రంజాన్ పండగ విశిష్టతను మరియు అల్లా ఈ ప్రపంచానికి సాటిన కురాన్ లోని సూక్తులను వివరించారు. ప్రార్థనల అనంతరం పేదలకు దానధర్మాలు చేశారు హిందూ సోదరులు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

ఆత్మకూరు రూరల్ : స్థానిక నంద్యాల మలుపు వద్ద ముస్లిం మైనార్టీలకు రంజాన్ పండుగ సందర్భంగా ఈద్ ముబారక్ పండగ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి మరియు యువ నాయకుడు శిల్ప కార్తీక్‌రెడ్డి, సమన్వయకర్త శిల్ప భువనేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మీర్, మండల అధ్యక్షుడు రాజమోహన్‌రెడ్డి కౌన్సిలర్ విజయ్ చౌదరి, మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యుడు ఎం.ఎ రషీద్ వైసీపీ నాయ కులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా-పి.రామచంద్రయ్య

విశాలాంధ్ర-పత్తికొండ: ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపట్టే తనను ఆదరిస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని పత్తికొండ నియోజకవర్గం సీపీఐ అసెంబ్లీ అభ్యర్థి పి. రామచంద్రయ్య తెలిపారు. గురువారం మద్దికేరమండలం బురుజులలో ప్రజలను కలుసుకొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వెనుకబడ్డ పత్తికొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో పాలక ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యారన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం ఉద్యమాలు చేపట్టే ఉద్యమకారులను శాసనసభకు పంపాలన్నారు. ఇండియా కూటమి బలపరుస్తున్న తనను ఆదరిస్తే పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పత్తికొండ, మద్దికేర మండల కార్యదర్శులుడి.రాజాసాహెబ్, నాగరాజు, జిల్లాసమితి సభ్యులు కారన్న, పెద్దఈరన్న, నాయకులు నాగిరెడ్డి, శ్రీనివాసులు, మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

తుపాకీతో బెదిరించి నిందితులపై కేసు నమోదు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని హులికన్వి గ్రామ సమీపంలో ఉన్న 33 సెంట్లు భూ వివాదంలో బోయ గౌర చిన్న ఈరన్న, ఎస్ రవికుమార్ కారులో అక్రమంగా ప్రవేశించి అప్పళయ్య గారి నాగరాజు, అతని కుటుంబ సభ్యులను అడ్డగించి లైసెన్సు లేని తుపాకీతో బెదిరించినట్లు ఎస్ఐ మహేష్ కుమార్ గురువారం విలేకరులకు తెలిపారు. ఈ ఘటనపై బాధితుడు నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బోయ గౌర చిన్న ఈరన్న, బోయ గౌర మహదేవ, గౌర నాగరాజు, గౌర పరమేష్, దాసరి చంద్రయ్య, రఘునాథాచారి, శ్రీనివాసులు, ఎస్ రవికుమార్ లపై కేసు నమోదు చేసి, నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్ఐ తెలిపారు. అలాగే వారి వద్ద నుండి కారును స్వాధీనం చేసుకొన్నట్లు ఆయన తెలిపారు.

తృటిలో తప్పిన పెను ప్రమాదం

- చిన్నటేకూరులో పండుగ పూట విషాదం
- విద్యుత్ షాకు గురైన 13 మంది చిన్నారులు
- లబోదిబోమంటున్న బాధిత కుటుంబ సభ్యులు
- పిల్లలను పరామర్శించిన పలువురు నేతలు
- ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

విశాలాంధ్ర-కల్లూరు: ఉగాది పండుగ రోజు చిన్నటేకూరు గ్రామంలో విషాదం చోటు చేసుకోవడంతో గ్రామ ప్రజలు లబోదిబోమంటున్నారు. ఈ మేరకు మండల పరిధిలోని చిన్నటేకూరు గ్రామంలో బుధవారం రాత్రి నుండి గురువారం తెల్లవారుజామున 6:20 గంటల సమయం వరకు గ్రామంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న పల్లకి ఊరేగింపులో విషాదం చోటుచేసుకుని 13 మంది పిల్లలు విగత జీవులుగా మారిన సంఘటన గ్రామ ప్రజలను ఎంతగానో కలిసివేసింది. ఉదయం 6:20 నిమిషాలకు గురుకుల కళాశాల ముందు పల్లకిని ఊరేగింపుగా మేళతాళాలతో తీసుకెళ్తున్న తరుణంలో స్పీడు బ్రేకర్ పై పల్లకి బండి ఒక్కసారిగా ఎక్కడంతో పైన ఉన్న 11 కె.వి విద్యుత్ తీగల కు తగిలి విద్యుత్ మంటలు బండికి తవించినట్లు స్థానిక ప్రజలు పేర్కొన్నారు. పల్లకి బండిని వెనుకవైపు నుండి పిల్లలు దోచుకుంటూ ఆనందోత్సాహాల మధ్య కూతలు వేసుకుంటూ వస్తుండగా విద్యుత్ పల్లకి బండికి ప్రవేశించగా పిల్లలు విద్యుత్ షాక్ తగిలిన త్రుహతప్పి పడిపోవడంతో పక్కనే ఉన్న ఇళ్ల ప్రజలు పల్లకి వెంట వస్తున్న భక్తులు పిల్లలను చూసి లబోదిబోమంటూ పిల్లలను పక్కకు తరలించారు. అప్పటికే బండి లాగుతున్న మరి కొంతమందికి కూడా విద్యుత్ షాక్ తగిలి కింద పడడంతో పల్లకి బండి అదుపు తప్పి పక్కనే ఉన్న కాలువ వైపు ఒరిగింది. కొంతమందిపై పల్లకి బండి పడగా మరి కొంతమంది పిల్లలు విద్యుత్ షాక్ గురై విగత జీవులుగా పడిపోయారు. దీంతో పిల్లల తల్లిదండ్రులు లబోదిబోమంటూ తమ పిల్లలను కాపాడుకునేందుకు కన్నీటి పర్వతమయ్యారు. జస్వంత్, ప్రవీణ్ ,పవన్ ,మల్లికార్జున, అజయ్, ఉమామహేశ్వర్, వెంకటేశ్వర్లు ,ప్రవీణ్ ,గౌతమ్, మనీష్ ,అఖిలేష్ ,కార్తీక్ ,సాత్విక్ ,వరుణ్, తదితర పిల్లలు విగత జీవులుగా ఉండడంతో వారిని ప్రత్యేక వాహనాల్లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించడంతో పిల్లల ప్రాణాలకు ఎలాంటి హాని జరగలేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ముగ్గురు పిల్లలకు మాత్రం బొబ్బలు పుట్టాయని వారికి మెరుగైన వైద్యం అందిస్తున్నట్టు తెలిపారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంటు ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి మరి కొంతమంది తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, స్థానిక ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సృజన తదితరులు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని పిల్లల పరిస్థితి పై ఆరాదీసి వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించి పిల్లల తల్లిదండ్రులను ఓదార్చారు. సంఘటన స్థలానికి విద్యుత్ శాఖ ఎస్ ఈ ఉమాపతి, ఏడిఈ సుబ్బన్నలు చేరుకొని ప్రమాదానికి గల కారణాలపై ఆరాధించారు. ప్రమాదం జరిగిన సమయంలో విద్యుత్తు తీసివేయడం జరిగిందని అయితే విద్యుత్ పల్లకి బండికి ఎలా వ్యాపించిందో అర్థం కావడం లేదని స్థానిక ప్రజలు అధికారులకు తెలిపారు. అయితే పల్లకి బండిలో జనరేటర్ ఉన్నట్లు వాటి ద్వారా కూడా షార్ట్ సర్క్యూట్ జరిగి ఉండవచ్చు అని పలు రకాల అనుమానాలను ప్రజలు వ్యక్తపరిచారు. ఏది ఏమైనా గ్రామంలో విద్యుత్ తీగలు చేతులకందెంత ఎత్తులో ఉన్నాయని వాటి వల్ల తరచూ గ్రామంలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాటి నుండి విముక్తి కలిగించాలని వేడుకున్నారు. స్పందించిన ఎస్ ఈ ఉమాపతి మాట్లాడుతూ సంఘటనపై ల్యాప్టాప్ ద్వారా స్కాన్ చేస్తున్నామని ప్రమాద కారణాలు పూర్తిగా తెలుసుకొని బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను కూడా పునరుద్ధరించేందుకు పాటుపడతామని ప్రజలకు హామీ ఇచ్చారు. 11 కెవి విద్యుత్తు ప్రమాదం చోటు చేసుకుంటే వాటి ప్రభావం మరోలా ఉంటుందని ఇక్కడ జరిగిన సంఘటన ఆశ్చర్యాన్ని గురి చేస్తుందని పిల్లలు కేవలం స్రతప్పి పడిపోయారే తప్ప ఎలాంటి ప్రాణహాన్ని లేదని ఆయన పేర్కొన్నారు. లెవెన్ కె.వి ప్రమాదాలు ఊహించని పరిణామం లో ఉంటాయని విద్యుత్ షాక్ తో పిల్లలకు ప్రమాదం జరగలేదని ప్రమాదానికి గల కారణాలను పూర్తిగా తెలుసుకొని నివేదికలు సిద్ధం చేస్తామన్నారు. పల్లకి ప్రమాదంలో జరిగిన సంఘటనలో పిల్లలకు ఎలాంటి ప్రాణాలను లేకపోవడంతో గ్రామ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయంపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నీటి కష్టాలు తీర్చాలని అల్లాను ప్రార్థించా.!

విశాలాంధ్ర- కర్నూలు: కర్నూలు నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న నీటి కష్టాలు తీర్చాలని అల్లాను ప్రార్థించినట్లు కర్నూలు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి.భరత్ చెప్పారు.నగరంలోని పాతఈద్గాలో ఆయన ఈద్ ఉల్ ఫితర్ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఆ తర్వాత ముస్లిం సోదరులను కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హిందూ, ముస్లిం, క్రిస్టియన్ తేడా లేకుండా అన్ని పండుగలను ప్రజలందరూ కలిసి జరుపుకోవడం కర్నూలు ప్రజల గొప్పతనమని తెలిపారు.

సెబ్ స్టేషన్‌లో రికార్డుల తనిఖీ

విశాలాంధ్ర-కోసిగి: స్థానిక సెబ్ స్టేషన్‌లో గురువారం విజయవాడ సెబ్ కమీషనర్ ఆదేశాల మేరకు హెడ్‌క్వార్టర్ సెబ్ అసిస్టెంట్ కమీషనర్ నేర విభాగం యం.సుధాకర్‌రెడ్డి కార్యాలయంలో ఆకస్మికంగా రికార్డులను తనిఖీ చేసి పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నాన్-డ్యూటీ పైడ్ మద్యము, నాటు సారా మరియు బెల్టు షాపులపై విస్తృతంగా దాడులు నిర్వహించి కేసులు పెట్టాలని సిబ్బందికి సూచించారు. పాత నేరస్తులపై బైండ్ ఓవర్ కేసులు నమోదు చేయలన్నారు. అక్రమ మద్యాన్ని తరలించే మార్గములో రోజురూట్ వాచ్‌లు నిర్వహించాలన్నారు.ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు అప్రమత్తంగా ఉంటూ విధులలో ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా విధులు నిర్వహించలన్నారు.కార్యక్రమములో కర్నూల్ సెబ్ డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్సు సీఐ నర్సానాయుడు, కోసిగి సెబ్ సీఐ మహబూబ్ బాష, ఎస్సై రమేష్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ ప్రధాత జగన్‌ను మరువవద్దు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : సంక్షేమ ప్రధాత జగన్ ను మరువవద్దని వైసీపీ రాష్ట్ర యువ నాయకులు ప్రదీప్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని గవిగట్టు, పీకలబెట్ట, బాపులదొడ్డి గ్రామాల్లో వైసీపీ రాష్ట్ర యువనాయకులు ప్రదీప్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖరరెడ్డిలు ఇంటింటికి తిరుగుతూ అవ్వాతాతలను కలిసి వైసీపీని మరో మారు గెలిపించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మళ్లీ ఇంటి వద్దకే పింఛన్లు పంపిణీ చేస్తారని హామీ ఇచ్చారు. కావున రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డిని నాల్గోసారి గెలిపించుకునేందుకు ప్రతికార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘురామ్, వైసీపీ నాయకులు రవి చంద్రారెడ్డి, గజేంద్ర రెడ్డి, పూజారి ఈరన్న, రాజశేఖర్ రెడ్డి, విజయేంద్ర రెడ్డి, నవీన్ రెడ్డి, జాము మూకన్న, ముక్కరన్న, అర్లప్ప, సర్పంచులు నాగరాజు, మూలింటి లక్ష్మి, చిన్నమహాదేవ, ఎంపీటీసీ సభ్యులు మహాదవమ్మ, నాయకులు గాదిరెడ్డి, మూకిరెడ్డి, ఈరన్న, మహాదేవ, అయ్యప్ప, డీలర్ మహాదేవ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుదాఘాతానికి గురైన 15 మంది చిన్నపిల్లలకు చికిత్స

విశాలాంధ్ర - కర్నూలు : చిన్నటేకూరులో బుధవారం రాత్రి జరిగిన ఉగాది ఉత్సవ రథోత్సవంలో ప్రభ లాగుతుండగా కరెంటు తీగలు తెగి కిందపడి 15 మంది చిన్న పిల్లలకు గాయాలయ్యాయి. ఈసందర్భంగా డా.చింతా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎవరు భయపడవలసిన అవసరం లేదని పిల్లలు అందరూ క్షేమంగా ఉన్నారని కేవలం 10 నుండి 15 శాతం మాత్రమే పిల్లలకు గాయాలు అయ్యాయనీ తెలిపారు. శస్త్ర చికిత్స నిపుణులు, పిల్లల వైద్యులు మరియు వైద్య నిపుణులు అందరూ పిల్లలకు వైద్యం అందిస్తున్నారు. మూడురోజుల తర్వాత పిల్లలందరినీ వారి ఇళ్ళకు పంపుతామని డాక్టర్స్ తెలిపారు.

భక్తిశ్రద్ధల మధ్య ప్రత్యేక నమాజు

విశాలాంధ్ర-ఆదోని : నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షల అనంతరం ముస్లిం మైనార్టీ సోదరులు గురువారం రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలమధ్య ప్రత్యేక నమాజులు చేసి పండుగను జరుపుకున్నారు. ముస్లింలు మసీదు, ఈద్గాల్లో రంజాన్ పండుగ సందర్భంగా ప్రత్యేక నమాజులు చేసి పండుగ రోజు మానవాళి కోసం ప్రత్యేకంగా దువా చేశారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద మసీదు అయిన ఆదోని షాహి జామియా మసీదులో రంజాన్ పండుగ నమాజ్ చదివేందుకు పెద్ద ఎత్తున ముస్లిం మైనార్టీలు తరలివచ్చి నమాజులు చేశారు. పాలస్తీని లోని గాజా ముస్లింల కోసం, అల్ అక్స మసీదు కోసం పట్టణంలోని అన్ని మసీదుల్లో ఇమామ్లు ప్రత్యేక దువా చేశారు. మసీదులో చిన్నారులు ప్రత్యేక నమాజులు చేసి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డి.ఎస్.పి శివ నారాయణస్వామి ఆధ్వర్యంలో నియోజవర్గ పరిధిలో పోలీసు నిగా ఉంచడం జరిగింది.

బాబు రాకతో భవిష్యత్తులు మారుతాయి- తుగ్గలి నాగేంద్ర

విశాలాంధ్ర-తుగ్గలి: సార్వత్రిక ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీకి ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్తు మారుతుందని మాజీశాలివాహన ఫెడరేషన్ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని బొందిమడుగులలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా తుగ్గలినాగేంద్ర హాజరయ్యారు.గ్రామంలో ప్రజలు పార్టీలకతీతంగా తుగ్గలి నాగేంద్రకు అడుగడుగునా నీరాజనాలు పలికారు. వీధి వీధినా తుగ్గలి నాగేంద్రకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తుగ్గలి నాగేంద్ర గ్రామ ప్రజలతో మాట్లాడుతూ గడచిన ఐదు సంవత్సరాలు ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఈసార్వత్రిక ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీని గెలిపించుకుంటే ప్రజలకు మంచి జరుగుతుందని తెలిపారు. గ్రామంలోని ప్రతి గడపకు తిరుగుతూ సూపర్ సిక్స్ మేనిఫెస్టో గురించి వివరిస్తూ ముందుకు సాగారు. తుగ్గలి నాగేంద్ర గ్రామంలోకి రాకతో కార్యకర్తల్లో ఉత్సాహం ఊపందుకుంది.

ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ గడచిన నాలుగున్నర సంవత్సరం తుగ్గలి నాగేంద్ర మాకు దూరం అయ్యాడు అని ఆవేదన చందని రోజంటూ లేదన్నారు. తిరిగి తుగ్గలి నాగేంద్ర తెలుగుదేశంపార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళా విద్యకు పూలే మార్గదర్శకుడు- కలెక్టర్ సృజన

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, స్త్రీ విద్య కొరకు పాటుపడిన మహాత్మా జ్యోతిరావు పూలే అందరికి ఆదర్శ ప్రాయుడని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు. గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని శరీన్ నగర్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.అలాగే అక్కడే ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కూడా పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థికంగా గానీ, సామాజికం గానీ ఒక చైతన్యవంతమైన జీవితం సాగించేందుకు చదువు చాలా అవసరమని మహాత్మా జ్యోతిరావు పూలే ఆనాడే చెప్పారన్నారు.. చెప్పడమే కాకుండా దానిని ఆచరించారన్నారు. కుల,లింగ, వివక్షతకు తావు లేకుండా విద్య, సమానత్వం ద్వారానే సామాజిక, ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయనే జ్యోతిరావుపూలే ఆలోచనా విధానాన్ని ప్రతిఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఆయన సహచరి సావిత్రిబాయికి గురువుగా మారి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు.

బాలికలకు, మహిళలకు చదువు కునేందుకు ప్రత్యేకంగా పాఠశాలలను నెలకొల్పారని, నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు ఆయన చేపట్టిన సంస్కరణలు చాలా గొప్పవని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర-సి.బెళగల్ : ప్రతి ఒక్కరూ మహమ్మద్ ప్రవక్త చెప్పిన సూక్తులను పాటించి ఆయన అడుగుజాడల్లోనే నడవాలని ముస్లిం మత పెద్దలు అన్నారు. గురువారం మండల కేంద్రమైన సి బెళగల్ తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఉన్న ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. నెల రోజులపాటు ఇంతటి మండుటెండల్లో కూడా ఉపవాస దీక్షలు చేసి నెలవంక రాకతో గురువారం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఉదయం 9 గంటల కు మసీదుల దగ్గర నుండి బయలుదేరి తక్బీర్ పట్టిస్తూ ఈద్గా మైదానానికి వెళ్లి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల అనంతరం మత పెద్దలు రంజాన్ పండుగ యొక్క ప్రాముఖ్యత మరియు మహమ్మద్ ప్రవక్త చెప్పిన సూక్తులను సందేశాలను క్లుప్తంగా వివరించారు. అలాగే రంజాన్ పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ఎవరైనా పేదలు ఆకలిదప్పులతో పడుతున్న విషయాలను తెలుసుకొని వారికి మనకు తోచినంత సహాయాన్ని చేయడం నెల రోజులపాటు ఉపవాస దీక్ష లో ముఖ్య ఉద్దేశమని ప్రతి ఒక్క ముస్లిం తనకు ఉన్నదానిలో కొంతైనా పేదలకు సహాయం చేసే దానగుణాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు అలింగనం చేసుకుని ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. అలాగే ముస్లిం సోదరులు హిందువులు అనేటువంటి తేడా లేకుండా ఒకరినొకరు అలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

కులాల మతాలకు అతీతముగా దానధర్మాలు చేయాలి

విశాలాంధ్ర-చిప్పగిరి: కుల మతాలకు అతీతంగా ఇంటి చుట్టూ పక్కల ఉన్న పేదలకు దానధర్మాలు చేయడమే చేయడమే ఇస్లాం మతం సాంప్రదాయమని రంజాన్ పండుగ సారాంశం పెద్దలైన సయ్యద్ హర్షద్ ఖాద్రి అన్నారు. గురువారం మండల కేంద్రమైన చిప్పగిరి భం భం స్వామి దర్గా ఆవరణలో ఈద్గల్ లోని ముస్లిం మత పెద్దలైన సయ్యద్ హర్షద్ ఖాద్రి ఆధ్వర్యంలో రంజాన్ పండుగ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇస్లాం మతం ప్రతి ఒక్కరి అభివృద్ధి కోరుకుంటుందన్నారు. మన సంపదలో కాస్త నిరుపేదలకు ఆర్థిక సహాయం అందించాలన్నారు. అప్పుడే రంజాన్ పండుగను సంతోషంగా చేసుకున్న వారమవుతారన్నారు. నెల రోజులుగా రంజాన్ మాసం అంతా రోజా లో ఉంటూ నియమ నిష్టతో ప్రార్థనలు చేసుకుని రంజాన్ పండుగను చేసుకోవడం జరుగుతుందన్న. అనంతరం చిప్పగిరిలోని దర్గాల్లో ప్రార్థనలను నిర్వహించారు. కార్యక్రమంలో సర్వర్ ఖాన్, సత్తార్ ఖాన్, ఖాదర్ బాషా, సుభాన్, షబ్బీర్ , రసూల్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగుండ్లలో నేడు పెద్దమ్మ విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-తుగ్గలి: మండల పరిధిలోని నల్లగుండ్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శుక్రవారం శ్రీ పెద్దమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు.బాబు స్వామి బృందం వారు బుధవారం గంగ పూజ,గణపతి పూజ,పుణ్యాహవాచనం,వృత్తి కరణం, నవగ్రహ పూజ, మండపారాధన, హోమం చేసి,అమ్మవారి విగ్రహాన్ని జలాధి వాసం గావించారు.గురువారం గణపతి పూజ,రుద్రాభిషేకం,నవగ్రహ పూజ, హోమం,ధాన్యాధి వాసం చేశారు.గ్రామపెద్దలు ఆధ్వర్యంలో సాయంత్రం అమ్మవారి విగ్రహం ను బండి పైవెంజేసి మేళతాలాలతోను, డప్పు వాయిద్యాలతోను గ్రామోత్సవం నిర్వహించారు.మహా మంగళహారతి ఇచ్చి, సయ్యాధివాసం చేశారు. శుక్రవారం వేకువ ఝామున శ్రీ పెద్దమ్మ విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం, గణపతి పూజ,నవగ్రహ పూజ, హోమం కార్యక్రమాలు నిర్వహిస్తామని,పూర్ణాహుతితో అమ్మ వారి ప్రతిష్ట కార్యక్రమాలు పూర్తవుతాయని పురోహితులు తెలిపారు.గ్రామస్తుల సహకారంతో భక్తులందరికి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు. భక్తులందరూ శ్రీపెద్దమ్మ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని, తీర్థప్రసాదములు స్వీకరించి, అమ్మ వారి ఆశీస్సులు పొందాలని గ్రామపెద్దలు తెలిపారు.

ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

విశాలాంధ్ర-బనగానపల్లె: మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. మండలకేంద్రంలో బనగానపల్లెలో ఆయా మసీదుల వద్ద ముస్లింలు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

కూటమి అభ్యర్థి విజయం కోసం ప్రచారం

విశాలాంధ్ర-హెరాళగుంద : పార్లమెంట్ ,అసెంబ్లీ ఎన్నికలు వచ్చే నెల 13న జరుగుతున్న సందర్భంగ ఆలూరు అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఆయా పార్టీల నేతలు చేస్తున్నారు. ఎన్డీఏ కూటమిలో చేరిన టీడీపీ. బిజెపి, జనసేన పార్టీ మద్దతునిస్తున్నాయి. ఆలూరు అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి వీరభద్ర గౌడ్ విజయానికి మండల టీడీపీ కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య టీడీపీ, బిజెపి, జనసేన జెండాలతో పాటు కండువాలను కట్టుకొని ప్రజలను కలుస్తున్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ అభ్యర్థులను గెలిపించాలంటూ కోరుతున్నారు . మూడు కండువాలను కట్టుకొని మండుటెండను లెక్కచేయకుండా మండల టిడిపి కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య తిరుగుతున్నారు. డాక్టర్ తిప్పయ్య మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చెప్పిన ప్రకారంగా నడుచుకుంటామని ఎన్డీఏ కూటమిలో చేరడం వల్ల వారి సహాయ సహకారాలు తీసుకుంటామన్నారు .జగన్ పాలన వల్ల ప్రజలు విసిగిపోయారని వచ్చే ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-జిల్లా పరిషత్తు : ప్రతిఒక్కరూ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని కర్నూలు, పత్తికొండ, ఎమ్మిగనూరు సబ్ డివిజన్‌లలోని పలు ప్రాంతాలలో కేంద్ర సాయిధ బలగాలైన 'సశస్త్ర సీమాబల్' సిబ్బందితో కలిసి పోలీసులు కవాతు నిర్వహించారు. ఆయా ప్రాంతాల పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీలోకి భారీగా చేరిక

విశాలాంధ్ర-హెరాళగుంద : హెళగుందలో గురువారం ఆలూరు అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి బి విరూపాక్షి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు కాకి పకీరయ్య, శ్రీరాములు, ఓబులేష్, వెంకటేష్‌తో పాటు 50 కుటుంబాలు టీడీపీని వీడి వైసీపీలో చేరారు. టీడీపీ నాయకులు పకీరయ్య, శ్రీరాములును విరుపాక్షి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.కొత్తగా చేరిన వారికి విరుపాక్షిని పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. పార్టీ విజయానికి కృషి చేస్తామని ముఖ్యమంత్రి జగన్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని కోరారు. వైసీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మీకు ఎలాంటి సమస్య వచ్చినా ముందుండి ప్రజా సమస్యలను తీర్చుతానన్నారు. కురువలు టీడీపీనీ వీడి వైసీపీలో చేరారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ షఫీ ఉల్లా, వైకాపా నాయకులు బి శ్రీరాములు ఈసా, కోకిల తోట శేషప్ప, అనుమప్ప, దుబ్బు కృష్ణ, పులి మద్రి స్వామి, జూటూరు మారయ్య, కేంచప్పా, మల్లయ్య, పంప దొడ్డ బసప్ప, చాకలి లక్ష్మన్న, ఎరుకలి నాగేష్, వెంకటరామిరెడ్డి, రమేష్, మోహన్ రాజుఎంపీటీసీ మల్లికార్జున, శివన్న, వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బలహీన వర్గాల ధీన జన బాంధవుడు పూలే

విశాలాంధ్ర-జిల్లా పరిషత్తు : బలహీన వర్గాల ధీనజన బాంధవుడు సమసమాజ నిర్మాణ కృషి అల్లుడు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి ప్రధాన మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా ఆయనకు ఇవే మా హృదయ పూర్వక వందనాలని జెడ్పీ సీఈవో జి.నాసరరెడ్డి అన్నారు. గురువారం జిల్లా పరిషత్ మినీమీటింగ్ హాల్లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు జరుపుకున్నారు. మొదటగా పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వారి సేవలు కొనియాడారు. కార్యక్రమంలో సూపరిడెంట్ రామ్‌గోపాల్, సరస్వతి, సిసిభరత్, సీనియర్ అసిస్టెంట్ ఉమా, జూనియర్ అసిస్టెంట్ వినీత, శీను, రమణలు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర-వెల్దుర్తి: రంజాన్ వేడుకలు గురువారం పట్టణంలో ఎన్ హెచ్ 44 హైవే షాది ఖానా దగ్గర రంజాన్ వేడుకలుఘనంగా జరిగాయి. ఈద్ అల్ ఫితర్ పర్వదినం సందర్భంగా మసీదులు, దర్గాల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.
మండలంలో జామియామసీదులో రంజాన్ వేడుకలు సంప్రదాయ బద్ధంగా జరిగాయి. ఆయా కమిటీలప్రతినిధులు,ఇమామ్లు కలిసి రంజాన్‌వేళ ప్రత్యేకప్రార్థనలు, సామూహికంగా ప్రార్థనలు చేశారు. ప్రార్థనలనంతరం ముస్లింసోదరులు పరస్పరం ఆలింగనాలు చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షల తెలియ జేసుకున్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 12, ఏప్రిల్ 2024

జ్యోతిరావు పూలే సేవలు మరువలేము

విశాలాంధ్ర-నంద్యాల రూరల్ : సమాజంలో నెలకొన్న సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా జ్యోతిరావు పూలే చేసిన సేవలు మరమలేమని టీడీపీ జిల్లా కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్ అన్నారు. గురువారం శ్రీ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక పద్మావతి నగర్ ఆర్చి దగ్గర ఉన్న శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11 జన్మించారని మన భారతీయ సామాజిక సంఘ సంస్కర్త మరియు మహారాష్ట్రకు చెందిన ప్రముఖ రచయితనీ అందువలన ఆయన చేసిన సేవలను ప్రతి పౌరుడు గుర్తుంచుకోవాలని తెలిపారు.సమాజంలోని సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా కృషి చేసిన మహనీయులు జ్యోతిరావ్ పూలే అన్నారు.ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడనీ ముఖ్యంగా అంటరానితనం,కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశాడన్నారు.1873 సెప్టెంబరు 24 న పూలే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశారన్నారు.ఈయన భార్య సావిత్రీబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులనీ పేర్కొన్నారు.పూలే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848 లో పూనాలో ప్రారంభించడం విశేషం.అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించారన్నారు. ప్రతి వ్యక్తి మహానుభావుల అడుగుజాడల్లో నడవాలని ఫిరోజ్ కోరారు.నివాళులు అర్పించిన వారిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు,కౌన్సిలర్ నాగార్జున , రాజేశ్వర్ రెడ్డి,ప్రసాద్ రెడ్డి , వేణు,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్

విశాలాంధ్ర-కోసిగి: ముస్లిం సోదరులు గురువారం భక్తిశ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్ వేడుకలు) జరుపుకున్నారు. ముందుగా తమ తమ ఇళ్ల నుంచి , మసీదుల నుంచి ర్యాలీగా బయలుదేరి రైల్వే గేటు పక్కనఉన్న ఈద్గా వద్ద ర్యాలీగా వచ్చి నమాజ్ చేశారు. మత పెద్ద అయినా "జాకీర్ మౌలానా" ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ యొక్క గొప్పదనాన్ని తెలియజేశారు. రంజాన్ మాసంలో పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరించిందని తెలియజేశారు.ప్రతి ఒక ముస్లిం ఆధ్యాత్మిక చింతనలో ఉండి అల్లాను ప్రతిక్షణం ఆరాధించాలన్నారు. ఇతరులకు కీడు చేయకుండా మంచి నడవడికలో నడిచి ఇతరులకు సహాయం చేసే విధంగా ఉండాలని , మన మతాన్ని ఆదరించి పర మతాన్ని గౌరవించాలన్నారు. ఈదుల్ ఫితర్ రంజాన్ ను పురస్కరించుకుని ప్రతిఒక ముస్లిం తను సంపాదించిన సంపాదనలో నిరుపేదలకు ధానం చేయాలన్నారు. కచ్చితంగా పుట్టిన పిల్లవాడు నుంచి చనిపోయే పండు ముసలి వరకు తప్పకుండా పాటించాలన్నారు. మంచి మార్గంలో నడిస్తే అల్లా కృపా దొరుకుతుందన్నారు. మనం సంపాదించిన సంపదలో ఆదాయం నుండి రెండున్నర రూపాయల చొప్పున మొత్తాన్ని తీసి నిరుపేదలకు డబ్బుల రూపంలో గానీ, ధాన్యం , వస్త్ర రూపంలో గాని ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్క ముస్లిం ఏఏ రంగాల్లో పని చేస్తున్నాడో , ఆయా రంగాల్లో వచ్చే ఆదాయంలో మొత్తాన్ని తీసి పంచాలన్నారు .ఇది అల్లా యొక్క ఆజ్ఞ అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని స్థానికంగా ఉన్న జామియా, నూరాని సున్ని, మదీనా, మజీద్ ఏ అక్సా, ఫారుఖి మసీదుల ముస్లిం సోదరులు వచ్చి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈద్గా నుంచి ఇంటికి వెళ్లే సమయంలో మధ్యలో దానధర్మాలు చేశారు. రంజాన్ వేడుకలను పురస్కపురస్కరించుకొని పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ప్రతిఒక్కరు ప్రవక్త అడుగుజాడల్లో నడవాలి

విశాలాంధ్ర-తుగ్గలి: ముస్లింలు అతి పవిత్రంగా అల్లా స్మరణతో భక్తి పారవశ్యంలో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేసి నెలవంక రాకతో పండుగవాతావరణంలో ప్రత్యేక ప్రార్థనలతో ముస్లిం సోదర సోదరీమణులు జరుపుకునే రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణు లందరికి సీపీఐ మండల కార్యదర్శి సుల్తాన్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలో ముస్లిం సోదరులు ఈద్గాలోప్రత్యేక ప్రార్థనల అనంతరం మత పెద్దలకు ముస్లిం సోదరులకు పవిత్రమైన రంజాన్ (ఈదుల్ ఫితర్) శుభాకాంక్షలు తెలియజేశారు. సందేశం అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగ సుల్తాన్ మాట్లాడుతూ రంజాన్ పండుగ ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని చెప్పారు. అల్లా అనుగ్రహం కోసం 30 రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండడం గొప్ప విషయమన్నారు.ఇస్లాం అంటే మత సామరస్యానికి ప్రతీక అని ప్రతీ ఒక్కరు ప్రవక్త అడుగుజాడల్లో నడవాలని ఆ అల్లా చల్లని దీవెనలతో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.



ఆత్మకూరు టౌన్: ఈదుల్ ఫితర్ సందర్భంగా ఆత్మకూరు మున్సి పాలిటీలోని రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ అహ్మద్ హుస్సేన్ స్వగృహం వద్ద ఈద్ వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, యువ నాయకుడు శిల్పా కార్తీక్ రెడ్డి, అహమ్మద్ హుసేన్ కి, ముస్లిం మైనార్టీలకు ఈద్ శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ముస్లిం మైనార్టీలు సంతోషంగా ఈద్ వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

మజ్జిగ పంపిణీ చేసిన శ్రీ విష్ణు పౌండేషన్



విశాలాంధ్ర-బనగానపల్లె: రంజాన్ పండగ సందర్భంగా ముస్లిం సోదరులతో పాటు ప్రతి ఒక్కరికి మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని శ్రీవిష్ణు పౌండేషన్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పుల్లారెడ్డి శ్రీవిష్ణుపౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుముందు మరెన్నో కార్యక్రమాలు శ్రీవిష్ణు పౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి పేదలకు ఉపయోగపడే విధంగా చేయుటలో అందిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ మానవత్వంగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తేనే ఈ సమాజంలో శాశ్వతంగా సేవలు ఉంటాయన్నారు.

ఉయ్యాలవాడ: మండలంలోని వివిధ గ్రామాల్లో ఈద్గా మైదానాలు అల్లాహు అక్బర్ నినాదంతో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్ ప్రత్యేక ప్రార్థనలు గురువారం నిర్వహించారు. మండల కేంద్రంలోని నూరాని, జామియా మసీదుల నుండి ముస్లిం సోదరులు ర్యాలీగాబయలుదేరి అల్లా నామస్మరణ చేస్తూ కుందూ నది ఒడ్డున ఉన్న ఈద్గా వద్దకు ఉదయం 9:30 గంటలకు చేరుకున్నారు. మతగురువు షంసులుద్దీన్ రంజాన్ పండుగ ప్రాముఖ్యత, మహమ్మద్ ప్రవక్త సందేశాన్ని క్లుప్తంగా వివరించారు. అనంతరం ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ సామూహికంగా ప్రార్థనలు చేశారు. పండుగ పురస్కరించుకొని ఒకరినొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు ముస్లిం సోదరులు తెలుపుకున్నారు.

ప్యాపిలి: మండలం పరిధిలోని ఆయా గ్రామాలలో ముస్లిం సోదరులు మసీదులలో రంజాన్ వేడుకలను గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలో ఉదయం 7 గంటలకు కిందిగేరి నుంచి ముస్లిం సోదరులు తక్బీర్ పఠిస్తూ ఈద్గాకు చేరుకున్నారు. ఈద్గాలో ప్రభుత్వ ఖాజీ, హాఫిజ్ మహబూబ్ ఖాన్ ఆధ్వర్యంలో ఈద్ ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల అనంతరం హాఫిజ్ రంజాన్ ప్రాశస్త్యాన్ని వివరించారు. ఆకలిదప్పులతో పేదలు పడుతున్న బాధలు స్వయంగా తెలుసుకోవాలన్నదే రంజాన్ ఉపవాసాల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. తద్వారా తనకున్న దానిలో కొంత పేదలకు దానం చేయాలన్న గుణం అలవడుతుందన్నారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు పరస్పరం ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. మండల పరిధిలోని జలదుర్గం, రాచర్ల, పోతుదొడ్డి, చిన్న పోదిల్ల, పెద్ద పోదిల్ల, ఏనుగుమర్రి, కొమ్మేమర్రి, నేరేడుచర్ల, మెట్టుపల్లి తదితర గ్రామాల్లోనూ రంజాన్ వేడుకలు ఘనంగా ముస్లింలు జరుపుకున్నారు. హిందూ ముస్లింలు తేడా లేకుండా ఒకరికొకరు అలింగనం చేసుకున్నారు.

కల్లూరు: రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులు కుటుంబ సమేతంగా రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. మేరకు మండల పరిధిలోని చిన్నటేకూరు, బస్తిపాడు, ఉలిందకొండ, పుసులూరు, బొల్లవరం, సల్కాపురం, పెద్దకొట్టాల, చిన్నకొట్టాల,మార్కాపురం , తడకనపల్లి, పెద్దటేకూరు తదితర గ్రామాలకు చెందిన ముస్లిం సోదరులు గత 30 రోజులుగా ఉపవాసాలు ఉంటూ రంజాన్ పండుగ రోజు ఉపవాసాన్ని విడిచి ఈదుగాలలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. నూతన దుస్తులు ధరించి ఈదిగాల దగ్గరకు చేరుకొని మత పెద్దలు బోధించిన వాక్యాలను వింటూ ప్రార్థన లు ముగించారు. పండుగ పురస్కరించుకొని స్వీట్లు తీయటి పాయసం భోజనాలు పంపిణీ చేశారు. మరి కొంతమంది పేదలకు చీరలు, బట్టలు పంపిణీ చేశారు. ఒకరికొకరు అలింగం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌండ హుస్సేన్, టైలర్ మహబూబ్ బాషా, గౌండ రఫీ, ఇదుర్ భాష తదితరులు పాల్గొన్నారు.

హొళగుంద : మండల కేంద్రమైన హొళగుందలో గురువారం ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు . పెద్ద మసీదు నుండి ఉదయం ఏడు గంటలకు జమాత్ పెద్దలు అల్లాను ప్రార్థిస్తూ పురవీధుల్లో తిరుగుతూ ఈద్గాకు చేరుకున్నారు .ఈద్గాలో మౌల్వి హబీబుల్లా నమాజు చేయించగా మౌల్వి అబ్దుల్ ఫాతిర్ ముస్లింలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ముస్లిం సోదరి ,సోదరులు నిరుపేదలకు దానధర్మాలు చేసి ఆదుకోవాలని కోరారు .రంజాన్ నెలలో ముస్లిం సోదరులు ఉపవాసం ఉన్నారని దీనివల్ల ఇతరుల ఆకలి దప్పికలను తెలుసుకోవడానికి దోహదం పడుతుందన్నారు. వృద్ధులను, అనాథులను, వితంతువులను, వికలాంగులను ప్రేమ అనురాగాలతో చూడడమే కాక ఆర్థిక అవసరాలతో మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దేశ సమగ్రత దేశ పురోగతికి ముస్లింలందరూ కలిసికట్టుగా ఉండాలని పేర్కొన్నారు. తల్లిదండ్రుల పట్ల ప్రతి ముస్లింలు విధేయులుగా ఉండాలని ఇరుగుపొరుగు వారితో స్నేహంగా మెలగాలని మద్యం, జూదం, వ్యభిచారం, దూరలవాట్లకు దూరంగా ఉండాలన్నారు .దేశాభివృద్ధిలో యూవకుల పాత్ర కీలకమైనదని యువ శక్తి ముందు ఏ శక్తి ఆగదని స్పష్టం చేశారు .ముస్లిం సోదరులకు తో పాటు మహిళలు కూడా అధిక సంఖ్యలో హాజరై ప్రార్థన చేశారు .ఆహలే సున్నతుల్ జామత్, నూర్ భాషా దూదేకుల ఈద్గాలో రంజాన్ పండుగ ప్రార్థనలు జరిగాయి.

బహుజనులంతా ఐక్యమైతే రాజ్యాధికారం సాధ్యం

మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దాం- వక్తల పిలుపు

విశాలాంధ్ర-వెలుగోడు : బహుజనులంతా ఐక్యమైతే రాజ్యాధికారం సాధ్యమని నాయకులు అన్నారు. వెలుగోడులోని ఇండియన్ పెట్రోల్‌బంక్ ఎదురుగా వెంపేం ట రోడ్డులోనిమహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద గురువారం జాతీయ బి.సి.సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో పూలే 197 జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బి.సి.సంఘము రాష్ట్ర కార్యదర్శి ఎస్.రఘు రాముడు యాదవ్ , లిటిల్ ఏంజిల్స్ హైస్కూల్ కరెస్పాండెంట్ డా.ఇమ్మానియెల్ , కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రాందాస్ , ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి నాగశేషులు , ఆర్.ఎం.పి.డాక్టర్ల సంఘము జిల్లా అధ్యక్షుడు డా.నాగశేషులు మాట్లాడుతూ జాతీయ సామాజిక ఉద్యమకారుడు , బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి. తన భార్య సావిత్రిబాయి పూలేను ఈ దేశానికి మొదటి ఉపాధ్యాయునిగా అందించినటువంటి గొప్ప సంఘసంస్కర్త, స్త్రీ జనోద్ధారకుడు.. సమసమాజ స్థాపన కోసం జీవితాంతం పోరాటం చేసిన మహా వ్యక్తి, మరణానంతరం కూడా ప్రపంచ మేధావి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఎంతో స్పూర్తినిచ్చి మహాత్మ జ్యోతిరావు పూలే ను గురువుగా ప్రకటించుకునేంత గొప్ప అభ్యుదయవాది, ఆదర్శవాది , మహానేత, నిజమైన "మహాత్మ" జ్యోతిరావు పూలే అని అన్నారు.ప్రతి ఒక్కరు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని , ఓటుకు నోటును అమ్ముకోకూడదని , రాష్ట్రంలో ఎస్సి , ఎస్టీ,బి.సి ,మైనార్టీ లపై దాడులు , అత్యాచారాలు పెరిగిపోయాయని , ఇలాంటి వారిని ప్రజలు రాజకీయంగా సమాధి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో లాయర్ రవి , బి.సి.నాయకులు నాగేశ్వరరావు , అంకన్న , నాగన్న , భాస్కర్ గౌడ్ , పేపర్ శివుడు ,రిటైర్డు ఉద్యోగి ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు రూరల్ : అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలన, మహిళోద్ధారణకు విశేష కృషి చేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిబా పూలే.సత్య శోధక్ సమాజ్‌ను ఏర్పాటు చేసి విద్య మరియు సామాజిక సం స్కరణల ద్వారా మాత్రమే అణగారిన వర్గాలు ఉన్నత స్థానాలకు చేరుకుంటాయని నమ్మి ఆ వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడ్డాడని మాలమహానాడునాయకు కొనియాడారు. గురువారం పూలే జయంతిని పురస్కరించుకునేందుకు ఆత్మకూరు పట్టణంలోని సంగమేశ్వరం సర్కిల్ గురువారం వివి రావు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు మల్లె ఎలీషా ఆత్మకూరు తాలూకా కమిటీ అధ్యక్షులు పెరుమాళ చింతలయ్య ఉపాధ్యక్షులు సగినేల రవికుమార్ ప్రధాన కార్యదర్శి పాతకోట భాస్కర్ పెరుమాల కేశవులు ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో మల్లెల కృష్ణారెడ్డి, సుగులూరి రాజగోపాల్ ప్రసాదు ,సుధాకర్ ,శివ ,భీమార్జునా, పాలమారి కేశాలు ,మరియు తదితరులు పాల్గొన్నారు.



చిప్పగిరి: బడుగు బలహీన వర్గాల బాంధవుడు జ్యోతిరావు పూలే అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఆలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చిప్పగిరి లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణ స్థాపనలో భావితరాలకు స్ఫూర్తి ప్రదాత, మహిళలందరికీ విద్యను అందించిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని ఇలాంటి మహానుభావుడు అడుగుజాడల్లో నడుస్తూ నేటి యువతరం ఆయన ఆశయాలను ముందుకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కరెంట్ గోవిందు, కాజీ పురం రాంబాబు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చిప్పగిరి వినోద్ కుమార్, స్వామి దాసు, వన్నూరు స్వామి, రాజేష్, మల్లికార్జున, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకడబూరు: పీడిత జన బాంధవుడు జ్యోతి రావ్ పూలే అని ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జిల్లా కార్యదర్శి బొగ్గుల తిక్కన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనందరాజు అన్నారు. గురువారం మండల కేంద్రమ్మైన పెద్దకడబూరులోని స్థానిక ఎస్సీ కమ్యూనిటీ హాలు నందు పూలే 197వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల అశాజ్యోతి పూలే అన్నారు. అనాటి కాలంలో సమాజంలోని అసమానతలు, అవిద్య, అజ్ఞానాలకు కులవైషమ్యాలు కారణమని, ముఖ్యంగా అనాటి సమాజంలో స్త్రీ వెనుకబాటుతనానికి, అణచివేతకు విద్య జ్ఞానం లేకపోవడం ప్రధాన కారణమని గ్రహించి స్త్రీ విద్య కోసం కృషి చేశారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ పూలే అశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంచోది బజారప్ప, మూకన్న, పక్కిరప్ప, కుదే తిమ్మప్ప, కాలనీ వాసులు పాల్గొన్నారు.

పాములపాడు : సామాజిక సంస్కర్తల దాశనీకుడు జ్యోతిరావు పూలే అని బీసీ సంఘం రాష్ట్ర సభ్యులు డాక్టర్ నాగన్న మరియు జాతీయ బీసీ సంఘం సభ్యులు సంజీవ రాయుడు, బీసీ సంక్షేమం జిల్లా నాయకులు గోపాల్, వేల్పుల ఆనంద్ పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మండల కేంద్రమైన పాములపాడు లో బీసీ మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు ముందుగా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సత్తార్ గ్రామంలో మాలి కుటుంబంలో గోవిందరాజు చిన్నబ్బాయి దంపతులకు జన్మించాడని సెకండరీ పాఠశాల వరకు విద్యనభ్యసించి సమాజంలో అనేక అవమానాలు ఎదుర్కొని అమెరికా రచయిత థామస్ పైన్ రచించిన 'ద రైట్ ఆఫ్ మ్యాన్, అనే గ్రంథం ద్వారా ప్రభావితుడై ప్రపంచాన్ని మార్చగల సాధనం విద్య ఒక్కటే వెనుకబాటుతనానికి అనుచితివేతకు విద్య జ్ఞానం లేకపోవడం ప్రధాన కారణమని గ్రహించి స్త్రీ విద్య కోసం కృషి చేశారు తన భార్య అయిన సావిత్రిబాయి బాయ్ కి టీచర్ ట్రైనింగ్ ఇచ్చి బాలికల పాఠశాలను స్థాపించి అంటరాని, అనగారిన బడుగు వర్గాల స్త్రీలకు పాఠశాలలు ఏర్పాటుచేసి దేశంలోనే మొదటి గా స్త్రీ విద్యకు పునాది వేసిన దర్శినీయుడనీ వారు పేర్కొన్నారు. బానిసత్వానికి కుల వ్యవస్థకు మూఢనమ్మకాలను మతాల కట్టుబాట్లకు రూపుమాపడానికి గులాం గిరి సేద్యగాడి పై చర్ల వంటి రచనలు చేసి సమాజాన్ని చైతన్యపరిచారు, సత్యశోధ సమాజం స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు చేశారు, ఆయన జీవిత చరిత్ర తెలుసుకొని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జ్యోతిరావుపూలేను తన గురువుగా ఎంచుకున్న అంటే పూలే స్త్రీ విద్యకు,అనగారిన బడుగు బలహీన వర్గాలకు ఆయన సేవ ఎలాంటిదో ఈనాటి యువతరం తెలుసుకొని జ్యోతిరావు పూలే ఆశయ సాధనాను, ఆదర్శ భావాలను సమాజ సేవలను ప్రతి ఒక్కరు పాటించి కొనసాగించాలని వారు తెలిపారు, అనంతరం బస్టాండ్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చౌడయ్య, గోవిందు, శివ శంకర గౌడ్,మురళి, వాసు, అబ్రహం, బిసి ఎస్సి ఎస్టి ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

పత్తికొండ: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబా పూలే అని బిజెపి కిషన్ మోర్చా అసెంబ్లీ ఇన్చార్జ్ సి.సి. రంగన్న, కో కన్వీనర్ గోవర్ధన్ నాయుడులు పేర్కొన్నారు. గురువారం మహాత్మ జ్యోతిబా పూలే 192 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పూలే చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతిబాపూలే విద్యావేత్త,గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. సమాజంలో కుల వివక్షత కు వ్యతిరేకంగా పోరాడి, విద్యా వ్యాప్తికి పూలే దంపతులు కృషి చేశారని తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ భాస్కర్, నాయకులు కరణం నరేష్, చంద్రన్న, బాబ్జి గౌడ్, నాగరాజు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

చాగలమర్రి : బడుగు బలహీన ,అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే 198 వ జయంతి వేడుకలను చాగలమర్రి పట్టణంలోని బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా చాగలమర్రి సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆ సంఘ జిల్లా నాయకులు సల్లా నాగరాజు ఆధ్వర్యంలో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సంఘసంస్కర్తగా అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిని కొనియాడారు. కార్యక్రమంలో సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం శాఖ అధ్యక్షుడు మహబూబ్ బాషా (టైలర్ భాష), ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు కశినేని ఓబులేసు, సిమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు బాల దస్తగిరి, సభ్యులు సుబ్బరాయుడు, శ్రీనివాసులు, సమ్మద్, సుధాకర్ రెడ్డి, మోహన్ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు

నంద్యాల రూరల్ : మహాత్మ జ్యోతిబాపూలే197వ జయంతి ఉత్సవాలు గురువారం దళిత బహుజన ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.మహాత్మ జ్యోతిరావు బాపూలే 197వ జయంతి ఉత్సవాలలో భాగంగా మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లం రాజకుమార్ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు, న్యాయవాది దక్కా చింతల్, మాల మహానాడు రాయలసీమ మహిళ అధ్యక్షురాలు గుర్రం లక్ష్మి, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నంద్యాల ప్రధాన కార్యదర్శి పిడుతల బాలయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు జిల్లెల్ల శ్రీరాములు, మాల మహానాడు నాయకులు దేవనగర్ సునీల్,మాల మహానాడు నాయకులు మచ్చ రాజశేఖర్, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు గంటల గిరి, కొమ్ము పాలెం సునీల్ మొదలగువారు ఈ జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు.సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మేకల లింగస్వామి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఔన్నత్యానికి, దళిత జాతుల అస్పృశ్యత నిర్మూలనకు ఇతోధిక కృషిచేసిన సామాజిక దళిత విప్లవ సంస్కర్త దీరో ధాత్తుడు మహాత్మ జ్యోతిబాపూలే అన్నారు.భారతీయతలో వెళ్లనుకొన్న అంటరానితనానిపై, అస్పృశ్యతపై, కుల వివక్షత పై వీరోచిత పోరాటం చేసిన దళిత విప్లవ విముక్తి ప్రధాత మహాత్మ జ్యోతిబాపూలే నని ఆయన కొనియాడారు. ముఖ్యంగా మనువాద విష చక్రంలో ఎన్నో భౌతిక మానసిక కులాంతరాలకు, అంతరాలకు చరమ గీతము పాడిన దిరోధత్తుడన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే సామాజిక సమన్యాయం అంతరాలు లేని భారతీయ సామాజికతకు ఇతోధిక కృషిచేసిన మహెూన్నత మూర్తి అని తెలిపారు. అనంతరం జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

కోవెలకుంట్ల: భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా నంద్యాల జిల్లా కోయిలకుంట్ల మండల ఉపాధ్యక్షులు మేడ,మల్లికార్జున ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కో ట్రెజరర్ మందుల. సీతారామయ్య పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే మహారాష్ట్రలో ఏప్రిల్ 11న జన్మించడం జరిగింది.పూలే గారు పేద కార్మికులు మరియు మహిళలతో సహా ప్రజలందరికీ సమానత్వం కోసం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే సామాజిక మార్పు తీసుకురావడానికి విద్య అవసరమని నమ్మి అతను బాలికల కోసం మరియు అట్టడుగు కులాల వారి పిల్లల కోసం పాఠశాలలను స్థాపించడం జరిగింది. ఇవే కాక పేద ప్రజల అభ్యున్నతికి నిరంతరం శ్రమించిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే ఈ సందర్భంగా వారిని స్మరించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పద్మ శంకర్. మండల నాయకులు పాల. వెంకటేశు పాల్గొనడం జరిగింది.

జిల్లా పరిషత్తు : జ్యోతి రావ్ గోవిందరావ్ పూలె జయంతి ని ఘనంగా గురువారం వైసీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా పూలె చిత్రపటానికి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్ పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ జ్యోతి రావ్ పూలె భారత దేశంలోనే మొట్ట మొదటి భారతీయ సామాజిక సంస్కర్త అని, అణగారిన వర్గాల అభివృద్ధి కోసం పనిచేసినమహనీయుడు అని కొనియాడారు. ఆయన భార్య సావిత్రి బాయి పూలె భారత దేశంలో మహిళా విద్యకు మార్గ దర్శకులని అన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర-చాగలమర్రి: పవిత్ర రంజాన్ పర్వదినాన్ని మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు గ భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా గురువారం ఈద్గాల వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈసందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు ప్రభుత్వ ఖాజీ యూనస్ మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినమన్నారు. ప్రతిఏడాది హిందూ, ముస్లిం సోదరులు కలిసి ఇక్కడ రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. 30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండి అల్లా అనుగ్రహం పొందుతారని తెలిపారు. ఆ అల్లా చల్లని దీవెనలతో చక్కగా వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. పలు చోట్ల పోలీసులు ముస్లింల మత ప్రార్థనలకు ఈద్గా వద్ద ఇబ్బంది లేకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.